



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 9 మే 2025 పేజీలు 9


### రాను.. రాను... అంగడి సరుకుగా

# మారుతున్న విద్యారంగం

- విస్తరిస్తున్న విద్యా వ్యాపారస్తులు
- నాదర్‌గుల్‌లో మాస్టర్ మైండ్స్ విద్యా వ్యవస్థ వ్యవహారం




బాలాపూర్ మేజర్ న్యూస్( మే 08): ఒకప్పుడు ఎంతో పవిత్రంగా భావించి, ఆరాధించి, పూజించిన విద్యావ్యవస్థనీ నేడు రాను.. రాను... అంగడి సరుకుగా మారిపోతుంది. అందుకు ఉదాహరణ మహేశ్వరం నియోజ కవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్లో ది మాస్టర్ మైండ్స్ తతంగం. విద్యా వ్యాపారంగా మాస్టర్ మైండ్స్ లో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లు తోందిని పలు వురు స్థానికులు అనుకుంటున్నారు. లాభ సాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతం లో కాం ట్రాక్టులు చేసిన వారు రాజకీయ నాయ కులు ప్రవేశించడం తో అటు కాంట్రాక్ట చేసినవారు వ్యాపా రులు రాజకీయ నాయకులు అక్కడ లాభాలు పంచు కుంటు న్నారని ప్రచారం కొనసాగు తోంది. ఈ నేపథ్యంలో నాదర్గుల్ ది మాస్టర్ మైండ్ చైర్మన్ వివిధ అనుబంధ శాఖల అధ్యక్షులు విద్యార్థులు లేకున్నా ఉన్నట్లుగా బహిరంగ అనుమతి తీసుకుని భవన అనుమతి లేకుండా మండల విద్యాశాఖ అధికారితో ఓపెన్ పర్మిషన్ తీసుకొని లావాదేవీలు కొనసాగిస్తున్నట్లు ప్రచారం సాగుతోందినీ చుట్టుపక్కల ఉన్న విద్యాసంస్థలు యజమానిల్లు పలువురుతూ అంటున్నారు.

అక్రమ నిర్మాణాలు, భవన నిర్మాణ పనులు సెల్లార్లోకు పర్మిషన్ లేకుండా జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు స్థానికులు వ్యక్తపరుస్తున్నారు.

ఫైర్, ట్రాఫిక్, ఆట స్థలాలు బిల్డింగు కు కూడా పర్మిషన్ లేకుండా కూడా ఓపెన్ పర్మిషన్తో అడ్మిషన్లు ఇస్తు న్నారని గుసగుసలు విన పడు తు న్నాయి. దీనితో విద్యార్థుల నుండి అడ్మిషన్లు తీసుకుని ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేసుకుంటున్నారనీ పలువురు యూనియన్స్ విద్యార్థుల ఆవేదన వ్యక్త చేశారు. రాను.. రాను...అంగడి సరుకుగా మారిపోతుంది.

మిగతా 2లో

### ప్రజల సమస్యలపై అధికారులు

# ఫోకస్ పెట్టాలి





మణికొండ మేజర్ న్యూస్ (మే 08)ః ప్రజల సమస్యలపై అధికారులు పోకస్ పెట్టాలని సీతారాం దూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజా సమస్యలు తెలుసుకునే కార్యక్రమం ద్వారా బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమం మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడ లోని బయూత్ కాలనీలో నాయకులు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా స్థానికులు మాట్లాడుతూ....

మిగతా 2లో



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...

- రైతులకు మద్దతు ధరతో పాటు సన్న రకానికి అదనపు బోనస్
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే, 08): జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో 2024-25 రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ ప్రారంభ మైందని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ పేర్కొన్నారు. మొత్తం 13 ధాన్యం సేకరణ కేంద్రాలను మండలాల్లో ఏర్పాటు చేశారు.

మిగతా 2లో

### జిల్లాలో ఇప్పటి వరకు 12,275 మెట్రిక్ టన్నుల

# వరి ధాన్యం కొనుగోలు చేశాం

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



పెద్దముల్,మేజర్ న్యూస్ (మే 08):జిల్లాలో ఇప్పటివరకు 12,275 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు సుమారుగా రూపాయలు 12 కోట్లు చెల్లించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.

మిగతా 2లో



### రాను.. రాను... అంగడి సరుకుగా

# మారుతున్న విద్యారంగం

**మొదటిపేజీ తరువాయి...** అ ప్రవేట్ విద్యారంగాన్ని అడిగేవారు అడ్డగించేవారు కరువైపోయారనీ పలువురు అనుకుంటున్నారు. ఒకప్పుడు వాస్తవంగా చూస్తే ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేటు పాఠశాలలు కనిపించేవి కావు. ఎక్కడో పట్టణాలలో నగరాలలో ప్రైవేటు బడులు నడిచేవి, నేటికీ ప్రతి వాడలో , ప్రతి వార్డులో ప్రైవేటు పాఠశాలలు వెలుస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలకు ధీటుగా పనిచేస్తున్నాయి. పేద, మధ్య కుటుంబాలలో రెక్కాడితే డొక్కాడని వారు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించాలి అనే ఆవేదనను ఇలాంటి మాస్టర్ మైండ్ పాఠశాలలు క్యాష్ చేసుకుంటున్నాయినీ కాలనీసువాళ్లు అంటున్నారు. భవనముల అనుమతి లేకున్నా అధికారులతో లాలూచీపడి దొంగ అనుమతులు పొంది పాఠశాలలు కొనసాగిస్తున్నారనీ తెలుపుతున్నారు. వేసవి సెలవులలో పాఠశాలలు నడపవద్దు అని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా వేసవిలోనే అడ్మిషన్లు తీసుకుంటూ ఇష్టం వచ్చినట్లు ఫీజులు వసూలు చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో వివిధ విద్యార్థుల సంఘాలు ప్రైవేటు విద్యారంగం వ్యవస్థపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కు విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేసిన కంప్లీట్‌లు ఉన్నట్లు తెలిపారు. ఉన్నత అధికారులు నూతనంగా వెలుస్తున్న విద్య రంగాలను సరైన నియమ నిబంధనలు ఉన్నాయా.. లేవా.. అనిపరిశీలించి పర్మిషన్ ఇవ్వగలరని కోరారు. అధికారులు కూడా కక్కుర్తి పడి తొందరగా పర్మిషన్ ఇవ్వద్దు అని వివిధ విద్యార్థుల సంఘాలు హెచ్చరిస్తున్నట్లు పేర్కొన్నారు.

## పుస్తకాలకు ఆదరణ ఎన్నటికీ తగ్గదు : ఎమ్మెల్యే గాంధీ

### హైదరాబాద్ మెట్రో బుక్ ఫెయిర్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : టెక్నాలజీ, ఈబుక్స్, ఆన్లైన్ ఎంత పెరిగినా.. పుస్తకాలకు ఆదరణ తగ్గదని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గురువారం ఆయన వివేకానందనగర్ లోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ లో నిర్వహించనున్న హైదరాబాద్ మెట్రో బుక్ ఫెయిర్ పోస్టర్ బుక్ ఫెయిర్ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డిజిటల్ యుగం పెరిగింది. అందరూ మొబైల్, ట్యాబ్స్ , కంప్యూటర్లలో తమకు కావాల్సిన పుస్తకాలు చదివేస్తున్నారు. సమాచారం సైతం సేకరించుకుంటున్నారు. కానీ ఎంత డిజిటలైజేషన్ పెరిగినా అచ్చు పుస్తకానికి మాత్రం ఆదరణ తగ్గడంలేదని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ నెల 16 నుంచి 25వ పదిరోజుల బుక్ ఫెయిర్ జరుగుతుందని పది రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పుస్తక ప్రియులు, విద్యార్థులు, రచయితలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, మల్లయ్య, నరేష్ తెలంగాణ బుక్ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్, ప్రైవేట్ విద్యాసంస్థల(ట్రెస్మ) రాష్ట్ర చైర్మన్ శివరాత్రి యాదగిరి, ఏఐఎఫ్డీవై నాయకులు వనం సుధాకర్, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 13వ తేదిన చార్మినార్‌వద్ద మిస్ వరల్డ్ పోటీదారుల హెరిటెజ్ వాక్-సంచాలకులు హనుమంతు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మిస్ వరల్డ్-2025 పోటీలను విజయవంతంగా జరిగే విధంగా ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఘనంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ సంచాలకులు జెడ్ హనుమంతు కొండిబా, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ ఓల్డ్ సిటీలోని చార్మినార్, లాడ్‌బజార్,చౌమహల్లా ప్యాలెస్‌లను పర్యాటక శాఖ డైరెక్టర్ హనుమంతు ,సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా,ఇతర శాఖల అధికారులతోకల్సి చేపట్టబోయే ఏర్పాట్లపై అన్ని ప్రాంతాలను సందర్శించి, తగిన నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే,10వ తేదినుంచి 3వ తేదివరకు మిల్ వరల్డ్ పోటీలను హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో భాగంగా ఈనెల 13న మిస్ వరల్డ్ పోటీదారులు హైదరాబాద్ పాత బస్తీని సందర్శించి, చార్మినార్‌వద్ద హెరిటెజ్ వాక్,లాడ్‌బజార్,చౌమెహల్లా సందర్శించనున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వ మంతా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ వేడుకలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని ఆయన చెప్పారు. పోటీదారులతపాటు దేశ,విదేశాలనుంచి ఈవెంట్ కవరేజీకి సుమారు మూడువేల మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని,వివిధ దేశాలనుంచి పోటీకివచ్చే వారిని తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలతో స్వాగతించాలని,పోటీలు పూర్తి అయ్యేంతవరకు ఏక్కడకూడ చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు అద్వితీయంగా ఉండాలన్నారు. మిస్ వరల్డ్ పోటీదారుల



సందర్శనను పురస్కరించుకుని ఏర్పాట్లు పకడ్బందిగా ఉండాలని, భద్రత కట్టుదిట్టంగా ఉండేలా చూడాలని, అవసరమైన,రవాణా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటరమణ,పర్యాటక శాఖ,పోలీస్ శాఖ, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గామ్ ఘటన బాధాకరమైనది

మియాపూర్,మేజర్ న్యూస్ : ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ఆనందంగా ఉందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. దశాబ్దాలుగా సహనం.. సహనం.. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారత్కు ఆపరేషన్ సింధూర్తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులు, వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృాఎతజ్ఞతలు తెలిపారు. కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెన్నంటే మేము ఉంటామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. పెహల్గామ్ లో పాక్ చేసిన ఉగ్రదాడి భారత్ ఆపరేషన్ సిందూర్ తో గట్టి జవాబును ఇచ్చిందన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుందని ఆరోపించారు. పుల్వామా, ఉరి ఘటనలు మరిచిపోలేనివన్నారు. పర్యాటకులను టార్గెట్ చేసి పహల్గామ్ లో ఉగ్రవాదులు దాడులు చేయడం జరిగిందన్నారు. పాక్ లోని ఉగ్రవాదులను ఏరిపారేయాలని రవీందర్ యాదవ్ కేంద్రాన్ని కోరారు. ఆ

### జిల్లాలో ఇప్పటి వరకు 12,275 మెట్రిక్ టన్నుల

## వరి ధాన్యం కొనుగోలు చేశాం

**మొదటిపేజీ తరువాయి...** శుక్రవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం మంచన్నపల్లి,మంబాపూర్ గ్రామాలలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీల్లో భాగంగా వరి ధాన్య సేకరణ కేంద్రానికి వచ్చిన దాన్యమును రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపవలసిందిగా ఇన్చార్జిలకు ఆయన ఆదేశించారు. ఇప్పటికే వికారాబాద్ జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలపడం జరిగిందని, ఇప్పుడే కోతలు మొదలైనట్లుగా తెలుపుతూ ఇప్పటి వరకు కొనుగోలు చేసిన వరి దాన్యమును రైస్ మిల్లర్లకు చేరవేసినట్లు ఆయన తెలిపారు.ఆకస్మిక తనిఖీలలో డిసిఎస్ఓ వి. మోహన్ బాబు, జిల్లా మేనేజర్ డి. మోహన్ కృష్ణలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...

**మొదటిపేజీ తరువాయి...** ఇప్పటివరకు 212 మంది రైతుల నుండి 1161.880 టన్నుల దొడ్డు రకం ధాన్యం, 57 మంది రైతుల నుండి 247.200 టన్నుల సన్న రకం ధాన్యం సేకరించబడింది.

★సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్.....

ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల లోపల వారి ఖాతాల్లో నేరుగా డబ్బులు జమవుతున్నాయి. ముఖ్యంగా, సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తోంది.

★నాణ్యత ప్రమాణాలు పాటించాలిః రైతులకు కలెక్టర్ సూచన...

తేమ, తాలు, మట్టి పెద్దలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తున్నందున, అలాంటి ధాన్యాన్ని తీసుకురావాలని రైతులకు కలెక్టర్ గౌతం పోట్రూ విజ్ఞప్తి చేశారు. హర్వెస్టింగ్ సమయంలో యంత్రాల్లో ఆర్పీఎమ్ విలువ 18-20 మధ్య ఉండేలా చూడాలని హర్వెస్టింగ్ మిషన్ యజమానులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.

★కేంద్రాల్లో అన్ని సదుపాయాలు-అధికారులు అప్రమత్తం...

కేంద్రాల్లో టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ మీటర్లు తదితర సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ సమాచారం వెదర్ ఫోర్ కాస్ట్ యాప్ ద్వారా రైతులకు ముందుగానే అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు.

★వెంటనే ట్యాబు ఎంట్రీ- వేగవంతమైన చెల్లింపులు...

ధాన్యం సేకరణ అనంతరం అదేరోజే రైస్ మిల్లులకు తరలించి ట్యాబు ఎంట్రీ చేయాలని ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించినట్లు కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. దీంతో రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా జరుగుతాయని చెప్పారు.

### ప్రజల సమస్యలపై అధికారులు

# ఫోకస్ పెట్టాలి

**మొదటిపేజీ తరువాయి...** జల మండలి లైన్ మెన్‌లు ఇష్టానుసారంగా నీటిని విడుదల చేస్తున్నారని ఏదైనా అడిగితే పైనుండి నీరు రావట్లేదని అన్నారు. అలాగే కానలీలలోని ఇష్టారీతిగా చెత్తను పెరుకుందని, వీధి లైట్లు వెలగడం లేదని, దొమల బెడుద ఎక్కువ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం దూళిపాళ, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, భానుచందర్, బొడ్డు శ్రీధర్, సుమనళిని, రమణ మూర్తి, బాబు రావులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి పల్లకి సేవ

హయత్ నగర్, మేజర్ న్యూస్: కొత్తపేట వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీ పీ సి సి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళ పల్లి ఉపేందర్ గుప్త, ప్రెసిడెంట్ వేణు, చింతల బాల రాజు, ఎల్ వీ కుమార్, నవీన్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇడ్లీ తెచ్చుకుంటానని వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దఅంబర్ పేటకు చెందిన తలారి భాగ్య (21) కూలి పని చేసుకుంటూ ఉంటుంది.

# విత్తన కంపెనీలపై టాస్క్ ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు

◆ అనుమతి లేని విత్తనాల తయారీపై కఠిన చర్యలు తీసుకుంటాం: జిల్లా వ్యవసాయ అధికారిణి కె. చంద్రకళ


విత్తన సంస్థ గోదాములో తనిఖీ నిర్వహిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారిణి కె. చంద్రకళ తదితర అధికారులు

**శామీర్‌పేట,మేజర్ న్యూస్ (మే,8):**
"అనుమతి లేకుండా విత్తనాలు తయారు చేస్తే గట్టి చర్యలు, కఠిన శిక్షలు తప్పవు," అని జిల్లా వ్యవసాయ అధికారిణి కె. చంద్రకళ హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని దేవరయాంజల్ పరిధిలో అనుమతి లేని విత్తనాల తయారీపై జిల్లా వ్యవసాయ శాఖ టాస్క్ ఫోర్స్ గురువారం విస్తృత తనిఖీలు చేపట్టింది. జిల్లా వ్యవసాయ అధికారిణి కె. చంద్రకళ ఆధ్వర్యంలో విత్తన ధ్రువీకరణ ఏడీ ఎం. శివకుమార్, ఎఒ రమేష్, స్పెషల్ ఆపరేషన్ టీం ఎస్సై కె. రోహిత్ తదితరులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డెన్మార్క్ సీడ్స్, యూనివెజ్ సీడ్స్, మహికో కంపెనీ, బ్రహ్మపుత్ర నర్సరీ, సిరి సీడ్స్, కోరమండల్ కంపెనీల కార్యాలయాలు, గోదాములు, తయారీ కేంద్రాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిల్వ విత్తన నమూనాలు, స్టాక్ రిజిస్టర్లు, అనుమతుల పత్రాలు సమీక్షించడంతో పాటు, విత్తన నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి కె. చంద్రకళ మాట్లాడుతూ,

"ప్రతి విత్తన కంపెనీ ప్రభుత్వ అనుమతి పొందిన నాణ్యమైన విత్తనాలే ఉత్పత్తి చేయాలి. అనుమతి లేని విత్తనాల తయారీకి పాల్పడితే విత్తన చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవు," అని హెచ్చరించారు.

**రైతులకు సూచనలు**

విత్తనాలు కొనుగోలు చేసే ముందు కంపెనీ అనుమతి ఉందో లేదో ఖచ్చితంగా పరిశీలించండి.

ప్యాకెట్‌పై కంపెనీ పేరు, ధ్రువీకరణ నంబర్, తయారీ తేదీ, గడువు తేదీ, తేమ శాతం వంటి వివరాలు సరిచూడండి.

అనుమానాస్పద విత్తనాల సమాచారం వెంటనే గ్రామ వ్యవసాయ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారికి తెలియజేయండి.

*నష్టాల నివారణకు ప్రభుత్వం ధ్రువీకరించిన కంపెనీల విత్తనాలనే వాడండి.*

ఏ విధమైన సందేహాలైనా పరిష్కరించుకోవడానికి సమీప వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి కె.చంద్ర కళ రైతులకు సూచించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం.....



**దోమ, మేజర్ న్యూస్ (మే08):**
దోమ మండల పరిధిలోని గుముడల్ గ్రామానికి చెందిన చాకలి దస్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజు రాత్రి మరణించారు. గ్రామ పెద్దలు మరణ వార్త తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్చి చాకలి సత్తయ్య, అంజలయ్య ధైర్యం చెప్పి ఆర్థిక సాయం 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ ఎంపీటీసీ ఓటర్ బాలప్ప, చాకలి మొగులయ్య ,చాకలి జనార్ధన్, చాకలి పాండు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని జంతు దాడిలో బర్రె దూడ మృతి

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 08)**



గుర్తుతెలియని జంతు దాడిలో బర్రె దూడ మృతి చెందిన ఘటన కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సక్రియ నాయక్ రోజు మాదిరిగానే తన పొలంలో బర్రె దూడను ఉంచి ఇంటికి వెళ్ళాడు. గురువారం ఉదయం పొలంకి వచ్చి రక్తపు మడుగులో ఉన్న బర్రె దూడను చూసి స్థానికులకు సాయచారం అందించాడు. ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు చిరుత దాడి చేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# లైసెన్స్‌డ్ సర్వేయర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

◆ మే 17 వరకు మీ సేవా కేంద్రాల్లో లభ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే, 8):**
తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (లాలిమ్) ఆధ్వర్యంలో లైసెన్స్‌డ్ సర్వేయర్ శిక్షణకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. శిక్షణ పొందాలనుకునే అభ్యర్థులు మే 5 నుండి 17 వరకు రాష్ట్రంలోని మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు ఫారాలను పొందవచ్చు. దరఖాస్తు ఫీజు రూ.100/-.

ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాల్లో 50 పని దినాలు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తి చేసిన తర్వాత వారు లైసెన్స్‌డ్ సర్వేయర్‌గా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసే అవకాశాలు పొందగలరు.

**అర్హతలు ఇవే:**
ఇంటర్మీడియట్ (గణితం తప్పనిసరి) కనీసం 60% మార్కులతో
ఐటీఐ డ్రాఫ్ట్స్‌మెన్ (సివిల్)
డిప్లొమా లేదా బీటెక్ (సివిల్)
లేదా దీనికి సమానమైన అర్హత

**శిక్షణ ఫీజు వివరాలు:**
OC: రూ.10,000/- BC: రూ.5,000/- SC/ST: రూ.2,500/-
దరఖాస్తులు కేవలం మీ సేవా కేంద్రాల్లోనే స్వీకరిస్తారు. ఇతర మార్గాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం లేదు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లాలిమ్ అధికారులు సూచిస్తున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 08)**
సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పేదల వైద్యం కోసం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హతగల ప్రతి కుటుంబానికి వైద్యం నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి నాయకులు గోపాల్ నాయక్, విష్ణు నాయక్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం అభివృద్ధికి ప్రతినిధులు ప్రణాళికలు సిద్ధం చేయాలి....


◆ అభివృద్ధి కి నిధులు రాబడుతా
◆ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



**తాండూరు,మేజర్ న్యూస్(మే 08):**
తాండూరు పట్టణంలోని శ్రీ కాళికాదేవి దేవాలయం అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తా అని, అందుకుగాను దేవాలయం అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలి అని ఆలయ కమిటీ సభ్యులకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. గురువారం నాడు జరిగిన దేవస్థానం పాలక మండలి పదవీ ప్రమాణ స్వికరోస్తవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ఆలయం అభివృద్ధి తో పాటు భక్తులకు అన్నీ సౌకర్యాలు కల్పించాలి అని పేర్కొన్నారు. టెంపుల్ అభివృద్ధి కోసం నిధులు రాబడుతా అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టెంపుల్ చెర్మన్ గా నియామకం ఐన పి.బస్వరాజ్ ను ఎమ్మెల్యే అభినందించారు. చెర్మన్ తోపాటు సభ్యులు ప్రమాణ స్వికరం చేశారు. ఈ

# వివిధ శుభకార్యల్లో పాల్గొన్న బుయ్యని ఫ్యామిలీ

◆ పలువురితో కలిసి పాల్గొన్న "బుయ్యని "దంపతులు


వేడుకల్లో పాల్గొన్న బుయ్యని దంపతులు.

**తాండూరు, మేజర్ న్యూస్ (మే 08):**
తాండూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఆర్. బి. ఓ. ఎల్, ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ఆయన సతీమణి ఐన బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి లు గురువారం నాడు తాండూరు లో జరిగిన వివిధ శుభ కార్యక్రమాలల్లో పాల్గొన్నారు. శ్రీనివాస్ రెడ్డి దంపతులు పలువురితో కలిసి పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించారు. పట్టణసమీపంలో ని జీపీర్ గార్డెన్ లో జరిగిన దీపక్ రెడ్డి,బిందుల, వివాహానికి హాజరై నారు. ఈ కార్యక్రమాలల్లో పార్టీ నేతలుతదితరులు పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసుల రాజీ కొరకు ప్రత్యేక లోక్ అదాలత్....

జూన్ 9 నుండి 12 వరకు లోక్ అదాలత్
ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
తాండూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శివలీల వెల్లడి



**తాండూరు,మేజర్ న్యూస్ (మే 08):**
వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణలోని కోర్టు పరిధిలో ఉన్న చెక్ బౌన్స్ కేసుల రాజీ కొరకు న్యాయంస్థానం శ్రీకారం చుట్టింది. ఈ మేంకు తాం దూరు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శివలీల గురువారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైదరాబాద్ వారి సూచన మేరకు చెక్ బౌన్స్ కు సంబంధించిన వారు రాజీ పడడం కోసం జూన్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కేసులు వేసుకొని కొట్లాడే బదులు రాజీ పడడం రాజా మార్గం అని ఆమె వెల్లడించారు. తాండూరు కోర్టులో చెక్ బౌన్స్ కేసులు వేసుకున్న వారి రాజీ పడి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
9 మే 2025

# నాసిరకం ఎరువులు, నకిలీ విత్తనాలు రైతులకు విక్రయించేవారిపై కఠినచర్యలు

▶▶ మాడ్గుల ఏఓ అరుణకుమారితో కలిసి మండలంలో ఎరువులు, విత్తనాల డీలర్‌షాపులు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయాధికారి

▶▶ ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, పురుగుమందులు విక్రయించాలని డీలర్లకు ఆదేశాలు ▶▶ పిఏసిఎస్‌ను సందర్శించి వరిధాన్యం కొనుగోళ్ళ రికార్డుల పరిశీలన





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 08): వానాకాలం పంటల సాగు ప్రారంభ సమయం ఆసన్నమవుతున్న తరుణంలో రైతులకు నాసిరకం ఎరువులు, పురుగుమందులతో పాటు నకిలి విత్తనాలు అంటగట్టాలని చూసేవారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి బి. నర్సింహ్మారావు హెచ్చరించారు. వ్యవసాయశాఖ ద్వారా అనుమతిపొందిన ఆధీకృత డీలర్లు తాము రైతులకు విక్రయించిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు సంబంధించి విధిగా రశీదులు ఇచ్చి రికార్డుల్లో పొందుపర్చాలని ఆయన సూచించారు. మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారితో కలిసి గురువారం జిల్లా వ్యవసాయాధికారి నర్సింహ్మారావు మాడ్గుల మండల కేంద్రంలోని మనగ్రోమోర్ సెంటర్, ఆగ్రో రైతుసేవా కేంద్రంతో పాటు మండలంలోని ఇర్విన్‌లో ఎరువులు, విత్తనాల డీలర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు, పురుగుమందుల నిల్వలు, రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భ ఆయన మాట్లాడుతూ ఆధీకృత డీలర్లందరు ప్రభుత్వ నిబంధనల మేరకు విక్రయాలు జరుపాలని, ఎమ్మార్పీ ధరలకే రైతులకు ఎరువులు, పురుగుమందులు విక్రయించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారిపై కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం మాడ్గుల సింగిల్‌విండో కార్యాలయ ఆవరణలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించిన రికార్డులు పరిశీలించి రైతులను ధాన్యం విక్రయాల్లో ఏవేని ఇబ్బందులు తలెత్తుతున్నాయా అన్న ఖివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయాచోట్ల జిల్లా వ్యవసాయాధికారి తనిఖీలు నిర్వహించిన సమయంలో మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి, ఏఇఓలు రాజేష్‌నాయక్, ప్రియాంక, ప్రసన్న, డీలర్లు రాజమోని జంగయ్యయాదవ్;కిరణ్, రమేష్, యాదయ్య తదితరులున్నారు.

# పత్రిక స్వేచ్ఛను అణిచివేయడం సరికాదు

## - సాక్షి ఎడిటర్ ఇంట్లో తనిఖీలు అమానుషం

## - టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డిజిల్లా కమిటీ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 8) : పత్రికల స్వేచ్ఛను అణిచి వేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేయడమేనాని, సాక్షి ఎడిటర్ ఇంట్లో ఆంధ్రప్రదేశ్ పోలీసులు తనిఖీలు చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు గురువారం టీడబ్ల్యూజేఎఫ్ రంగా రెడ్డి జిల్లాలో అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.సత్యనారాయణ, ఎం.సైదులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఓ బాధ్యత గల పత్రికా ఎడిటర్ ఇంట్లో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేయడం సరికాదన్నారు. నిబంధనలు పాటించకుండ, ప్రజాస్వామ్య పద్దతులకు తిలోదకాలిస్తూ... జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా పోలీసులు వ్యవహారించడం సరైన పద్ధతి కాదన్నారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా, జర్నలిస్టులను భయపెట్టాలనే ఉద్దేశంతో పోలీసులు చట్టానికి విరుద్ధంగా వ్యవహారించడాన్ని జర్నలిస్టు నేతలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. తప్పు చేస్తే నిబంధనల ప్రకారం వ్యవహరించాలని, కానీ ఏకపక్షంగా ఇళ్లల్లోకి చొరబడటం ఏమిటని ప్రశ్నించారు. ఎడిటర్ ధనుంజయరెడ్డిపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తి వేయాలని వారు డిమాండ్ చేశారు.

# మానవత్వం చాటుకున్న చింపుల సత్యానారాయణరెడ్డి

## -రూ.1లక్ష30వేలతో

## స్నేహితుడికి స్కూటీ అందజేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 8) ః తనతో పాటు కలిసి చదువుకున్న స్నేహితుడు దివ్యాంగుడు పడుతున్న ఇబ్బందులు గుర్తించి స్నేహితుడు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి మానవత్వం చాటుకున్నాడు. చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామానికి చెందిన కావలి హన్మయ్య(అంగవైకల్యం) చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1980-81సంవత్సరంలో చదువుకున్నాడు. ఇటీవల పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకున్నారు. హన్మయ్య ప్రయాణం సాగించేందుకు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి స్వంత డబ్బులు రూ.1లక్ష30వేలతో స్కూటీ కొనుగోలు చేసి గురువారం తోటి పూర్వ విద్యార్థులతో కలిసి చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో పూజ చేయించి హన్మయ్యకు కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.... తనతో పాటు చదువుకున్న హన్మయ్య చిన్ననాటి నుంచే దివ్యాంగుడుగా ఉన్నాడని, చదువుకున్న రోజుల్లో తమతో పాటే కలిసి మెలిసి ఉండేవాడన్నారు. తనకు స్కూటీ ఇప్పించాలని హన్మయ్య కోరడంతో ఈ చిన్న సహాయం చేయడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న స్నేహితులకు తమవంతు సహకారం అందించాలని సూచించారు. సేవభావాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. మంచి మనస్సుతో స్నేహితునికి స్కూటీ కొనిచ్చి మానవత్వం చాటుకున్న చింపుల సత్యనారాయణరెడ్డిని పలువురు అభినందించారు. అనంతరం హన్మయ్యను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఖాజాపాషా, నాయకులు మహేశ్వర్‌రెడ్డి, కాసుల రాఘవేందర్‌గౌడ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్‌కుమార్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# బాలాపూర్ తాసిల్దార్ ఇందిరా దేవికి వినతి

★బాలాపూర్ బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పలువురు

బాలాపూర్ మేజర్ న్యూస్( మే 08): బాలాపూర్ బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి తిమ్మిని గిరీష్ పలువురు సభ్యుల ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ ఇందిరా దేవికి అక్రమ లేఔట్ లు చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ పెద్ద చెరువు నుండి కొత్త మోనికుంట వరకు వెళ్లే నీటి కాలువను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఔట్లు చేస్తున్నారని బాలాపూర్ బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి తిమ్మిని గిరీష్ పలువురు సభ్యుల ఆధ్వర్యంలో బాలాపూర్ తాసిల్దార్ ఇందిరా దేవికి వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే.. బాలాపూర్ పెద్ద చెరువు నీళ్లు కాల్వ వెంబడిఅగ్రికల్చర్ భూముల్లో సర్వే నెంబర్లు 272, 273,275,276,277,278,281 లో నుండే నీటి కాలువ పూడ్చివేస్తూ లేఔట్ చేస్తున్నారు. ఈ అక్రమ లేఔట్లో చేస్తున్న అక్రమదారులపై చట్టపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని తాసిల్దార్ ను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ శ్రీరాములు, పి ఉమేష్, సిహెచ్ యాదయ్య, తిమ్మిని గిరీష్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# గుఱ్ఱం పల్లి. వనం పల్లి గ్రామాలలో మహిళా బిసి సేన నూతన కమిటీలు ఏకగ్రీవం

## - చౌదరి గూడెం మండల బిసి సేన అధ్యక్షులు ప్యాటజయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగినది

## - మండలంలో నీ అన్ని గ్రామాలలో రోజు రోజు పెరుగుతున్న బిసి చైతన్యము



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:9): మండల పరిధిలోని గుఱ్ఱం పల్లి. వనం పల్లి గ్రామాలలో గురువారం నాడు బి సి సేన గ్రామస్థాయి సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బి సి సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బి సి లను ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడుతూ బి సి లకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారికి సముచిత స్థానం దక్కెంతవరకు మన ఉద్యమం కొనసాగుతుందని పసుపు ల ప్రశాంత్ తెలిపారు. మనకు స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకూ అగ్రకులాలదే పెత్తనం చెలాయిస్తూ న్నారని ఆయన అన్నారు. మనం బి సి ల గొంతు దేశానికే వినిపించేలా చేయాలని ఆయన సూచించారు. గ్రామస్థాయిలో నీ కమిటీలు పట్టు దలతో పని చేయాలన్నారు. వనం పల్లి గ్రామ కమిటీ లో బి. మమత. లావణ్య. నవనీత. అనిత. లు ఏకగ్రీవంగా ఎన్నికైన రని మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ తెలిపారు . అనంతరము గుఱ్ఱం పల్లి లో రమాదేవి. అనుసూయ. లక్ష్మ మ్మ. యాదమ్మ తదితరులను ఎన్నుకున్నట్లు జయ శ్రీకాంత్ తెలిపారు.

# కొల్కులపల్లిలో గుండెపోటుతో మొగుతాల బిక్షమయ్యగౌడ్ మృతి

★నివాళులర్పించి కుటుంబీకులకు ఆర్థికసహాయం

చేసిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్ దంపతులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 08): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన మొగుతాల బిక్షమయ్య గౌడ్ గుండెపోటుకు గురై బుధవారం రాత్రి మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు భట్టు అనురాధరెడ్డి దంపతులు బిక్షమయ్యగౌడ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట గౌడసంఘం నాయకులు మొగుతాల పర్వతాలుగౌడ్, విజయ్‌గౌడ్, బాలకృష్ణ, మట్ట శ్రీను, పుల్లెల మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్ , గ్రామస్థులు ఉన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన టిఏ వెంకటదాసు




**ధారూర్,మేజర్ న్యూస్ (మే 8):** మండల పరిధిలోని ఎబ్బనూర్ గ్రామంలో ఉపాధి పనుల ను గురువారం టిఏ వెంకటదాసు, పంచాయతీ కార్యదర్శి కల్పన లతో కలిసి పనులను పరిశీలించారు. కూలీల వద్దకు వెళ్లి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.మస్టర్ లో ఉన్న పేర్లను చదివి కూలీలు ఎంతమంది హాజరయ్యారు అనే విషయాలను తెలుసుకున్నారు. వర్క్ ఐడి వద్ద కూలీలు అందరూ ఒకే వద్ద కాకుండా ఇంకో వద్ద పనులు ఎందుకు చేస్తున్నారని అలా ఎందుకు జరుగుతుందని ఫీల్డ్ అసిస్టెంట్ నర్సిములు ను ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పాడు.దీంతో టిఏ వెంకట దాసు మస్టర్ ఉన్న వాళ్ళందరూ ఒకే చోట పని చేయాలని మరో వర్క్ ఐడి ఉంటే ఆ వర్క్ ఐడీలో కూలీలు అక్కడే పని చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు తెలిపారు. మరోసారి అలా జరగకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింములు ను హెచ్చరించారు.

## చీదంకుంట భూమిని లేఅవుట్ చేశారన్న ఆరోపణలతో

# రెవెన్యూ శాఖ ఉలిక్కిపాటు....!

- సర్వే నం. 249పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి: రామిడి నరేందర్ రెడ్డి
- నిబంధనల మేరకు వెంటనే చర్యలు తీసుకుంటాం: తహసీల్దార్ అశోక్ కుమార్




**కీసర, మేజర్ న్యూస్ (మే, 8):** కీసర మండల కేంద్రంలోని కీసర గ్రామ పంచాయతీకి చెందిన అనుబంధ రెవెన్యూ గ్రామం 'దాయర'లో ప్రభుత్వానికి చెందిన సామూహిక నీటి వనరైన "చీదంకుంట" భూమిని అక్రమంగా " కేవీఆర్ టౌన్ షిప్ " పేరు తో లేఅవుట్ చేసి విక్రయాలు జరిపారని గ్రామస్థులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలకు సన్నద్ధమవుతున్నారు. గ్రామానికి చెందిన రామిడి నరేందర్ రెడ్డి తహసీల్దార్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, సర్వే నం. 249లోని మొత్తం 6.16 ఎకరాల భూమి మొదట రెవెన్యూ (సేత్వార్) రికార్డుల్లో "పోరంబోకు"గా నమోదు అయింది. అనంతరం కాలక్రమంలో గ్రామస్తులు ఈ భూమిని "చీదంకుంట"గా వినియోగించుకుంటూ వచ్చారు. ఈ కుంట నీటిని దిగువ రైతులు పంటల సాగుకు ఉపయోగించేవారని తెలిపారు.


అయితే, ఇటీవల అనధికారికంగా ఈ భూమిపై పట్టాలు మంజూరవడం, పాస్ పుస్తకాలు జారీ కావడం, ఆపై కామసాని వెంకట్ రెడ్డి అనే రియల్టర్ లేఅవుట్ వేసి స్థలాలు విక్రయించడమన్న విషయాలు వెలుగులోకి వచ్చాయని నరేందర్ రెడ్డి తెలిపారు. ఇది పూర్తిగా అక్రమమని,ఈ కుంటలో దిగువ ఉన్న రైతులు పండించే పంటకు నీటి కొరత ఏర్పడుతున్నాయని,తద్వారా ప్రజల హక్కులను భంగపరిచే చర్యలుగా అభివర్ణించారు.


***"ఇప్పటి వరకు జరిగిన లావాదేవీలు చెల్లవు": గ్రామస్తులు***


ఈ భూమిపై ఇప్పటివరకు జారీ చేసిన పాస్ పుస్తకాలు, జరిగిన దస్తావేజులను రద్దు చేయాలని, భవిష్యత్తులో ఏవైనా లావాదేవీలు చెల్లవని అధికారికంగా ప్రకటించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా, భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని దాని పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తహశీల్దార్ అశోక్ కుమార్ కు వినతిపత్రం అందజేసిన కార్యక్రమంలో.. కందాడి హన్మంత్ రెడ్డి, నూకల గూడెం సుధాకర్ రెడ్డి, కందాడి సత్తి రెడ్డి, నాయకపు వెంకటేష్ ముదిరాజ్,రమేష్ గౌడ్, అల్లాదుర్గం ఆంజనేయులు,నక్కా దుర్గేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

***"నిబంధనల మేరకు చర్యలు తప్పవు" : తహసీల్దార్ అశోక్ కుమార్***

ఈ అంశంపై స్పందించిన తహసీల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ, "వినతిపై సీరియస్‌గా దృష్టి సారించాం. ఇది గతంలో ప్రభుత్వ (పోరంబోకు) భూమిగా నమోదై ఉంటే సంబంధిత రికార్డులు పూర్తిగా పరిశీలించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటాం. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తాం" అని హామీ ఇచ్చారు.



## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 08)**

- రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య
- మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని రైతాంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కుస్మసముద్రం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500 రూపాయలు బోనస్ ఇస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ భరత్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు కేశవులు, స్థానిక నాయకులు బాబు, శ్రీరామ్, సతీష్, రైతులు పాల్గొన్నారు.

## నేటి నుండి కుల్కచర్లలో డబ్బుల వికెట్ టోర్నమెంట్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 08)**




నేటి నుండి కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా స్థాయి డబుల్ వికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ... నేడు రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారుల యొక్క పేర్లతో డ్రా తీసి శని ఆదివారం వరకు టోర్నమెంట్ ముగించనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి 10వేలు, ద్వితీయ బహుమతి 5వేలు ఇవ్వనున్నట్లు వారు చెప్పారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9951507890, 9705555459, 9959906881 నంబర్ లను సంప్రదించాలన్నారు.

# రైతులకు అందుబాటులో జొన్న కొనుగోలు కేంద్రాలు

## మండల వ్యవసాయ అధికారి కరుణాకర్ రెడ్డి



**కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 08):** రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కరుణాకర్ రెడ్డి తెలిపారు. జొన్న పంట సాగు చేసిన రైతులందరూ, తమ పంట ఉత్పత్తిని కొనుగోలు చేయడానికి మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ యందు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఎకరాకు 14 క్వింటాళ్ల జొన్నలు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు రూ. 3,371/- రూపాయలు. దళారుల చేతిలో రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను విరివిగా సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. రైతులు తమ ఉత్పత్తిని అమ్మే సమయంలో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తేవాలన్నారు. రైతులందరూ తమ ఉత్పత్తిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే అమ్మకాలు చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరు ఉపయోగి ంచుకోవాలని తెలిపారు. పంటల నమోదు ఆధారంగా కొనుగోలు చేయడం జరుగు తుందని, రైతులు తమ వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర రసీదు తీసుకొని కొనుగోలు కేంద్రానికి వెళ్లాలని రైతులకు సూచించారు.

# మైనింగ్ కేసులో కడిగిన ముత్యంలా బయటపడ్డ సబిత ఇంద్రారెడ్డి

★భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు గట్టు మహిపాల్


టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గట్టు మహిపాల్

బాలాపూర్ మేజర్ న్యూస్(మే 08): ఓబుళాపురం మైనింగ్ కేసులో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి కడిగిన ముత్యంలా బయటికి రావడం అభినందనీయం, హర్షణీయమని, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు గట్టు మహిపాల్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈ సందర్భంగా సబిత ఇంద్రారెడ్డికి ప్రత్యేకంగా మనస్ఫూర్తిగా హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మాజీ మంత్రి మన శాసన సభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి తనపై పెట్టిన అక్రమ కేసులకు భయపడకుండా విచారణకు అధికారులకు పూర్తిగా సహకరించి తనపై పెట్టిన అక్రమ కేసుల పై న్యాయస్థానం నిర్దోషిగా ప్రకటించడం బి ఆర్ ఎస్ కార్యకర్తలను ఆనంద డోలికల్లో ముంచెత్తిందని హర్షం వ్యక్తం చేశారు. పట్లోళ్ల ఇంద్రారెడ్డి మరణానంతరం వరకు ప్రజాక్షేత్రంలోనికి రాని సబిత ఇంద్రారెడ్డి భర్త మరణం తర్వాత ప్రజాక్షేత్రంలోకి రావడం అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేత చేవెళ్ల చెల్లెమ్మ అని పిలిపించుకోవడం ఆ సమయంలో తాను కూడా వైయస్సార్ కి అత్యంత అభిమానిగా ఉండడం, అప్పటినుండి సబిత ఇంద్ర రెడ్డిని దగ్గర నుండి చూడడం మరచిపోలేని సంఘటన అని అన్నారు. ఆ నేపథ్యంలోనే సబిత ఇంద్రారెడ్డి డాక్టర్ వైయస్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయంలో హోం శాఖ మంత్రిగా పనిచేయడం ఆ సమయంలో ఈ ప్రాంత నిరుద్యోగులు అనేకమంది పోలీస్ శాఖలో ఉద్యోగాలు పొందడం మరిచిపోలేని సంఘటన అని మహిపాల్ గుర్తు చేసుకున్నారు. ఆ నేపథ్యంలోనే హోం శాఖను సబిత ఇంద్రారెడ్డికి అప్పగించడం సమర్థవంతంగా శాఖను నిర్వహించడం ఆమెకే చెల్లిందని, పోలీసు రక్షణ శాఖ అంటే రేయింబవాళ్ళు పనిచేయవలసిన శాఖ అని ఒక మహిళ అయినా ఉక్కు దృఢ సంకల్పంతో ఆ శాఖను నెగ్గుకొని రావడం అప్పటి ముఖ్యమంత్రి ఏ కార్యక్రమం చేపట్టిన చేవెళ్లను ఎన్నుకోవడం అది సబిత ఇంద్రారెడ్డి సెంటిమెంట్ గా ఆమె ఖాతాలో జమ అవుతుందని అన్నారు. దానితో మహేశ్వరం ప్రాంతం అభివృద్ధికి సబితా ఇంద్రారెడ్డి ఆద్యులు అయ్యారు, అని అనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. రాజకీయ అనుభవం లేకున్నా ప్రజాక్షేత్రంలో ఆమె నిలబడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసి ఎంతోమందికి ఆప్తురాలుగా నిలిచిన మా నాయకురాలు నిర్దోషి అని మొదటి నుంచి మేము నమ్మామని ఇప్పుడు న్యాయస్థానం తీర్పుతో లోకానికి కూడా ఆమె నిజాయితీ తెలిసిందని అన్నారు. నిజాయితీ, నీతివంతమైన పాలన కొరకు సబితా ఇంద్రారెడ్డి అహర్నిశలు పనిచేస్తున్న సంగతి మాఅందరికీ తెలుసునని ఆమెపై తప్పుడు కేసులు పెట్టి ఇన్నాళ్ల మానసిక క్షోభకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాక్షేత్రంలో ఉన్న నాయకులు తమపై తప్పుడు కేసులు ఆరోపణలు వస్తే కోర్టులో తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలని అందుకు నిదర్శనం సబిత ఇంద్రారెడ్డి అని అన్నారు. కేసుల నుంచి తప్పించుకు నేందుకు కోర్టు స్టే లు తెచ్చుకుంటే తప్పు చేసినట్లే అవుతుందని, సబితా ఇంద్రారెడ్డి నీతికి నిజాయితీకి నిలువుటద్దమని అందుకే ఆమె స్టే ల జోలికి వెళ్లలేదని కోర్టు తప్పకుండా ఆమెను నిర్దోషిగా ప్రకటిస్తుందని నమ్మకం ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని పట్లోళ్ల మీద మెండుగా ఉందని,అదే చెక్కుచెదరని ధైర్యంతో చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో ఉండడం న్యాయస్థానాలను నమ్మడం మైనింగ్ కేసులో కడిగిన ముత్యంలా బయటికి వచ్చారని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గట్టు మహిపాల్ హర్షం వ్యక్తం చేశారు. మా సబితమ్మ ఎప్పటికీ తప్పు చేయదని మా ప్రాంత ప్రజలందరికీ తెలుసునని గట్టు మహిపాల్ అన్నారు. సిబిఐ కోర్టు సబిత ఇంద్రారెడ్డిని నిర్దోషిగా ప్రకటించడం పట్ల గట్టు మహిపాల్ ప్రత్యేకంగా మనస్ఫూర్తిగా హృదయపూర్వకంగా హర్షం వ్యక్తం చేశారు. అమ్మ కన్నీళ్ళతో కోర్టు మెట్లు ఎక్కిన సబితమ్మ 12 సంవత్సరాలపాటు న్యాయపోరాటం చేసి చివరకు ఆనందభాష్పాలతో తమకు కనిపించడం తమ జీవితం పరమార్థమైందని గట్టు మహిపాల్ కొనియాడారు.


మైనింగ్ కేసులలో కడిగిన ముత్యంలా నిర్దోషి సబిత ఇంద్రారెడ్డి అని కొనియాడారు.

# అజ్ఞాత పాకిస్తానీయులను పాక్‌కు పంపండి

–బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అనంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 8) : దేశ భద్రతలో భాగంగా చేవెళ్ల ప్రాంతంలో ఎవరైన అక్రమంగా నివాసం ఉంటున్న పాకిస్తానీయులు, వలసదారులు ఎవరైన ఉంటే పోలీసులు వారిని గుర్తించి పాకిస్తాన్‌కు పంపించాలని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి కోరారు. జమ్ము కశ్మీర్‌లో హిందువులను లక్ష్యంగా చేసిన ఉగ్రవాదుల దుర్మార్గపు చర్య దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. దాడి నేపథ్యంలో భారత ఇంటలిజెన్స్ సంస్థలు వెల్లడించిన దాని ప్రకారం పాకిస్తాన్ ఉగ్రవాదుల ప్రమేయం ఉందని స్పష్టంగా కనిపిస్తుందన్నారు. దేశభద్రతకే ముప్పు కల్పించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, చేవెళ్లలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసులను, అధికారులను కోరారు. చేవెళ్ల మండలంలో ఎవరైన అనుమానితులు కనిపిస్తే పోలీసులకు తెలుపాలని సూచించారు.

# అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు

–స్వల్పగాయాలతో బయటపడ్డ ప్రయాణికులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 8) : ఆర్టీసీ బస్సు కమాన్ పట్టీలు విరిగి బస్సు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకుపోయిన సంఘటన చేవెళ్ల మండల పరిధిలోని మీర్జగూడ రెవెన్యూ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి కోస్గి వెళ్తున్న ఆర్టీసీ బస్సు చేవెళ్ల పరిధిలోకి రాగానే బస్సు కమాన్‌పట్టీలు ఒక్కసారిగా విరిగిపోవడంతో రన్నింగ్‌లోనే ఆర్టీసీ బస్సు రోడ్డు కిందకు దూసుకుపోయింది. డ్రైవర్ అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పడంతో ఒక్కసారిగా ప్రయాణికులు ఊపిరి పిల్చుకున్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వారికి స్వల్పగాయాలు అయ్యాయి. బస్సులో దాదాపు 100 ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది. రన్నింగ్‌లో బస్సు కుడివైపు కమాన్ పట్టీ విరిగి బస్సు ఎడమవైపు దూసుకువచ్చిందని డ్రైవర్ తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని స్వల్పగాయాలైన ప్రయాణికులను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# దొంగతనం కేసును ఛేదించిన కడ్తాల్ పోలీసులు

▶▶ నిందితుడిని అరెస్ట్ చేసి 6 తులాల బంగారు ఆభరణాలు, ఒక బైక్, సెల్ ఫోన్ స్వాధీనం

▶▶ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన కడ్తాల్ సి.ఐ గంగాధర్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 08): కడ్తాల్ మండలం చరికొండ గ్రామానికి చెందిన గుల్లకుంట జంగమ్మ అనే మహిళపై దాడిచేసి ఆమె మెడలో నుండి 2 తులాల బంగారు పుస్తెలతాడు, మూడున్నర తులాల బంగారు పత్తీలు ( నెక్లెస్)తో పాటు అరతులం చైన్‌ను దొంగిలించిన అదే గ్రామానికి చెందిన నాగిల్ల మహేష్ అనే నిందితుడిని అరెస్ట్‌చేసి అతనివద్ద నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలతో పాటు ఒక బైక్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు కడ్తాల్ సి.ఐ గంగాధర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు చరికొండకు చెందిన గుల్లకుంట మహేష్ అనే వ్యక్తి ఈనెల 7న హైదరాబాద్‌లో బంధువుల వివాహానికి వెళ్తున్నానని, తిరిగి రావడానికి ఆలస్యమవుతుందని కాబట్టి అతని తల్లి గుల్లకుంట జంగమ్మను పొలం నుండి తీసుకురావాలని పక్కపొలం వ్యక్తి అయిన అదే గ్రామానికి చెందిన నాగిల్ల మహేష్‌కు తెలిపినట్లు చెప్పారు. కాగా హైదరాబాద్‌కు వెళ్లిన గుల్లకుంట మహేష్ తన తల్లి రాత్రి 10గంటల వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో నాగిల్ల మహేష్‌ను వివరాలు అడిగితే సరైన సమాచారం ఇవ్వకపోవడంతో గ్రామస్థులతో కలిసి పొలం వద్దకు చేరుకొని వెతుకగా జంగమ్మ పశువుల కొరకు పెంచే చొప్పలో మూలుగుతూ కనిపించిందని, వివరాలు అడిగితే తనపై నాగిల్ల మహేష్ దాడిచేసి తన మెడలోని బంగారు ఆభరణాలు లాక్కెళ్ళినట్లు జంగమ్మ రోదిస్తూ వివరించినట్లు ఆమె కుమారుడు పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు సి.ఐ తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన కడ్తాల్ పోలీసులు గురువారం నిందితుడైన నాగిల్ల మహేష్ ఫోన్ లొకేషన్ ఆధారంగా ట్రేస్ చేసి అరెస్ట్ చేయడం జరిగిందని సి.ఐ పేర్కొన్నారు.విచారణ అనంతరం నిందితుడు దొంగిలించి పొలంలోని ఓ రాయికింద దాచివుంచిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, దొంగతనం కేసును ఛాకచక్యంగా వ్యవహరించి ఛేదించిన కడ్తాల్ ఎస్.ఐ వరప్రసాద్, ప్రొబేషనరి ఎస్.ఐ చంద్రశేఖర్, పోలీసు ఉద్యోగులను షాద్‌నగర్ ఏసిపి అభినందించి ఉన్నతాధికారులకు సమాచారమిచ్చి తగిన రివార్డులను అందజేయనున్నట్లు తెలిపారని సి.ఐ వివరించారు.



# బీజేపీ బలోపేతానికి కృషి

–బీజేపీ మండల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 8) : భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులుగా ఎన్నికైన మున్నూర్ శ్రీకాంత్‌ను గురువారం చేవెళ్ల బీజేపీ నాయకులు స్వీట్లు తినిపించి, శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.... బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీలో అందరిని కలుపుకుని చేవెళ్లలో పార్టీని పటిష్టపరుస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో పార్టీ తనకు అధ్యక్ష పదవి కట్టబెట్టిందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధితో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. తన పదవికి సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు కేశపల్లి వెంకట్‌రాంరెడ్డి, కృష్ణగౌడ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కృష్ణమోహన్, నాయకులు కరుణాకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల పథకం..

# శరవేగంగా రెండో దఫా సర్వే..

## 10 ముఖ్యమైన అంశాలు

***ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఓవైపు పైలెట్ గ్రామాల్లో పునాది స్థాయి దాటిన ఇళ్లకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిన సర్కారు.. మిగిలిన ప్రాంతాల్లోనూ నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపడుతోంది.***




**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 7:** ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి ఇప్పటికే పైలెట్ గ్రామాల్లో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మిగతా గ్రామాల్లో అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు రంగంలోకి దిగాయి. ఒక్కో మండలాన్ని జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షిస్తున్నారు. ప్రతి గ్రామంలో.. గెజిటెడ్ స్థాయి అధికారి సుమారు 200 దరఖాస్తులను సర్వే చేస్తున్నారు. దీనికి సంబంధించిన ముఖ్యమైన 10 అంశాలు ఇలా ఉన్నాయి

***10 ముఖ్యమైన అంశాలు ..***

1.రెండో దఫా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు సంబంధించి అర్హతలు ఏంటి, జాబితాలో అనర్హులు ఎంతమంది ఉన్నారో సర్వే ద్వారా తేల్చనున్నారు.

2.దరఖాస్తుదారు వృత్తి, ప్రస్తుత ఇంటి స్థితిగతులు, ఇంటి నిర్మాణానికి సొంత జాగా ఉందా.. ఒకవేళ స్థలం ఉన్నా దానికి సంబంధించిన పట్టా, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉన్నాయా పరిశీలిస్తున్నారు.

3.గ్రామీణ ప్రాంతాల్లో అయితే దరఖాస్తు చేసుకున్న వారి ఆదాయం నెలకు రూ.15,000, పురపాలికలు, నగరాల్లో రూ.25,000లోపు ఉందా.. అంతకన్నా ఎక్కువ సంపాదిస్తున్నారా అనే వివరాలను జాబితాలో పొందుపరుస్తున్నారు.

4.గ్రామాల్లో దరఖాస్తుదారు కుటుంబం స్థానికంగానే నివాసముంటుందా, నగరపాలికపురపాలికల్లో అయితే ఐదేళ్లుగా నివాసముంటున్నారా లేదా అనే సమాచారం సేకరిస్తున్నారు.

5.ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేనివారిని.. ఈ సర్వే ద్వారా అనర్హుల జాబితాలో చేర్చనున్నారు. క్షేత్రస్థాయిలో గెజిటెడ్ అధికారి సర్వే చేసి అర్హులుగా గుర్తించి ధ్రువీకరించిన వారికే రెండో దఫాలో ఇందిరమ్మ ఇళ్లు దక్కనున్నాయి.

6.ప్రభుత్వం ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించింది. తొలి దఫాలో భాగంగా ప్రతి మండలానికో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద అధికారులు ఎంపిక చేసి అర్హులైన వారి ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు.

7.ప్రస్తుతం అధికారుల సర్వే పూర్తయ్యాక జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ధ్రువీకరించిన దరఖాస్తుదారులకే.. ఇళ్లు దక్కనున్నాయి. ఈ నెల 30 వరకు అర్హతల పరిశీలన ప్రక్రియ పూర్తికానుంది. మే 2 వరకు లబ్ధిదారుల జాబితాను గ్రామ, పురపాలిక, నగరపాలిక కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు.

8.'రెండో దఫా ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులను గుర్తించే ప్రక్రియ సాగుతోంది. ఒక్కో గెజిటెడ్ అధికారి 150 నుంచి 200 దరఖాస్తులను సర్వే చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక జిల్లాలోని అర్హుల జాబితాను తొలుత కలెక్టర్‌కు అందజేస్తాం. అక్కడి నుంచి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి చేరుతుంది. లబ్ధిదారుల తుది జాబితాలను ప్రదర్శించి ఇళ్లు మంజూరు చేస్తాం' అని అధికారులు చెబుతున్నారు.

9.ఈ పథకం కింద అర్హులైన పేద కుటుంబాలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తారు. ఇది పూర్తిగా సబ్సిడీ రూపంలో ఉంటుంది. ఇల్లు లేని వారికి ఉచితంగా స్థలం లేదా స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తారు.

10.ఇంటి నిర్మాణం పూర్తయిన దశలను బట్టి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు నేరుగా నగదు బదిలీ చేస్తారు. సాధారణంగా నిధులు మూడు లేదా నాలుగు విడతలుగా విడుదల చేస్తారు

బేస్ మీట్ నిర్మాణానికి సంబంధించిన 30 వేల రూపాయలు ఉపాధి హామీ పథకం ద్వారా అందించేందుకు ప్రభుత్వం కొత్త చర్యలు చేపట్టినట్లు సమాచారం త్వరలోనే దీనిపై గైడ్లైన్స్ వస్తున్నట్లు అధికారులు వెల్లడించారు గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మండల విద్యా అధికారి వెంకటయ్య గౌతపూర్, చెంగోల్, చింతామణి పట్నం పర్వతాపూర్, గ్రామాలలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో సమాచారం తెలుసుకుంటూ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి స్థలం తో పాటు వివిధ ప్రశ్నలు అడిగి కుటుంబ సభ్యులతో తెలుసుకున్నారు పరిశీలించిన అనంతరం పంచాయతీ కార్యదర్శు వారి యొక్క వివరాలను ఎంపీడీవో విశ్వప్రసాద్ సాయంత్రం పంచాయతీ కార్యదర్శి లతో సమావేశమై ఇందిరమ్మ పథకం సర్వే ఏ విధంగా నడుస్తుంది సమస్యలు ఏమైనా గుర్తిస్తున్నారా అని అని అడిగి తెలుసుకున్నారు సర్వే చేసినా లబ్ధిదారుల యొక్క వివరాలను ఎంపీడీవో కు పంచాయతీ కార్యదర్శులు నివేదికనుఅందించారు సర్వేలో పాల్గొన్న తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నే నాగప్ప, పంచాయతీ కార్యదర్శి ఫక్రోజి రాసనం మల్లారెడ్డి, ఎం నాగప్ప, ఎం వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 8) :**



ఆర్టీసీ ప్రయాణీకులకు మెరుగైన సేవలు కల్పించేందుకు, వారు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి ఇతర అంశాలపై తగు సూచనల కొరకు నేడు మధ్యాహ్నం 03.00 గంటల నుండి 04.00 గంటల వరకు మేడ్చల్ డిపోలో డయల్ యువర్ డిపో మేనేజర్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు డీఎం ఎ.సుధాకర్ తెలిపారు. కావున ప్రయాణీకులు 03.00 గంటల నుంచి 04.00 గంటల వరకు ఫోన్ 9959226152 నంబర్ కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తారని తెలిపారు.

## "మే 20 సమ్మెను విజయవంతం చేద్దాం" ఆశ కార్యకర్తల పిలుపు

**లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనంతో పాటు పెన్షన్ అమలు డిమాండ్**




**కీసర:**

శతాబ్దకాలంగా కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, యజమానుల అనుకూలంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, మే 20న జరిగే జాతీయ స్థాయి కార్మిక%-%కర్షక సమ్మెలో ఆశ కార్యకర్తలు భాగస్వామ్యం కాబోతున్నారని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం. రేవతి కళ్యాణి తెలిపారు.

ఈ మేరకు గురువారం కీసర పీహెచ్‌సీ వైద్యాధికారికి సమ్మె నోటీసు అందజేశారు. కనీస వేతనం రూ.26,000, నెలవారీ రిటైర్మెంట్ పెన్షన్ రూ.10,000 అమలు చేయాలని, అలాగే ఆశా వర్కర్లను అధికారికంగా కార్మికులుగా గుర్తించాలన్న డిమాండ్లు ఆమె ఉత్కంఠగా వ్యక్తం చేశారు. "ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించడం, సంఘం ఏర్పాటు చేసే హక్కును తొలగించడం వంటి నిర్ణయాలు రాజ్యాంగ విరుద్ధమైనవే," అని ఆమె అన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ:

ఈ డిమాండ్లను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు మే 20 సమ్మెకు ప్రచార హోరెత్తించే క్రమంలో, ఓల్డ్ కీసర మండల ప్రజాపరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మే 20న ఆశ కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు రేవతి కళ్యాణి వెల్లడించారు. లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ కంపెనీలకు రుణ మాఫీలు ప్రకటిస్తున్న ప్రభుత్వం, కరోనా కాలంలో నిరంతరంగా సేవలందించిన ఆశ కార్యకర్తలకు కనీస వేతనం చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శంకరమ్మ, మంగ, సునీత, రాణి, జయప్రద, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



## దమ్మాయిగూడ బీజేపీ పగ్గాలు తోట నరేష్‌కి

### పార్టీ బలోపేతానికి కృషి చేయాలి ఈటల రాజేందర్

**కీసర, మేజర్ న్యూస్ (మే, 8):**

దమ్మాయిగూడ మున్సిపాలిటీ బీజేపీ నూతన అధ్యక్షుడిగా తోట నరేష్ పటేల్ నియమితులయ్యారు. నూతన బాధ్యతల నేపథ్యంలో తోట నరేష్, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్‌ను జిల్లా రూరల్ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ సమక్షంలో మర్యాదపూర్వకంగా గురువారం కలిసారు. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వంపై కృతజ్ఞతలు తెలియజేశారు. తన నియామకాన్ని స్వాగతించిన ఈటల, తోట నరేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ "ఇచ్చిన పదవిని సేవా అవకాశంగా భావించాలి. పార్టీకి సేవలందించడమే గాక, స్థానికంగా బీజేపీ శక్తిని విస్తరించేందుకు ప్రతినిధులుగా మీరు శ్రమించాలి" అని సూచించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తోట నరేష్ మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చిన పార్టీ నేతలకు కృతజ్ఞతలు. నేనీ బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహిస్తాను. దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాను" అని అన్నారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రంరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తదితర నేతలను కూడా ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో గాలి సంపత్ యాదవ్, విక్రమ్ సింగ్, శేఖర్ చారి, బిలకంటి ధర్మేందర్, గోవర్ధన్ రెడ్డి, పద్మావతి, చక్రపాణి, రగునాథ్ సింగ్, శేఖర్ గౌడ్, డాక్టర్ బాలయ్య, ఆంజనేయులు కుమార్, లింగా సంతోష్, చిరంజీవులు, సుధాకర్, ప్రణీత్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుట్టుంపల్లి,రావిర్యాల లో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమం విజయవంతం...



**జిల్లేడు- చౌదరి గూడెం, మేజర్ న్యూస్( మే 08):** చౌదరి గూడెం మండల పరిధిలోని గుట్టుం పల్లి,రావిర్యల గ్రామాలలో గురువారం నాడు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం అశేష జనవాహిని లో మన ఆశాజ్యోతి షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.... జై బాపు అంటే మహాత్మాగాంధీ కాంగ్రెస్ పార్టీ కి జాతీయాధ్యక్షుడు గా 100 సంవత్సరా లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మహాత్మాగాంధీ జీ ఆశయాలను ఆచరణలో ఉండే విధంగా చూసుకోవాలి అని ఆయన అన్నారు. జై భీమ్. ఒక దేశం సక్రమమైన పద్ధతిలో ఉండాలంటే ఆ దేశ ప్రజల అభివృద్ధి జరుగాలంటే ఒక చట్టం ( రాజ్యాంగం) ఉంటే అన్ని దేశాల రాజ్యాంగా లని సువిశాల భారతదేశా నికి రాజ్యాంగాన్ని రచించిన మహానుభావలైన బి ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకోవడం. దేశంలో బడుగు బలహీన వర్గాల వారికి ఎన్నో హక్కులను కల్పించిన ఘనత బి ఆర్ అంబేద్కర్ గారికే దక్కుతుంది అని ఆయన అన్నారు. ప్రపంచ దేశాల రజ్యాంగలను చదివి మనదేశ ప్రజలకు అనుగుణంగా ఉండే విధంగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ జై భీమ్ అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళారు.జై సంవిధా న్. భారత దేశ ము లో నీ ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ. స్వాతంత్రం హక్కులను కల్పించిన ఈ రాజ్యాంగం గురించి అందరికీ అవగాహన చేయడం మన అందరి కర్తవ్యం అని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలకు అవగాహన చేయడమే జై సంవిధా న్ కార్యక్రమం అనీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు,కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి,షాద్ నగర్ బ్లాక్ కమిటీ అధ్యక్షుడు బాల్ రాజు గౌడ్,మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ ,మాజీ మునిపల్ చైర్మెన్ అగ్గునురి విశ్వం, నందిగామ మాజీ ఎం పి టి సి కొమ్ము కృష్ణ,శ్రీనివాస్ ,బెక్కాం శశిధర్ ,మాజీ సర్పంచ్ బాల్ రాజు,మాజీ సర్పంచ్ శివకుమార్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్,రామకృష్ణ,మాజీ జ్పెటీసీ విశాల శ్రవణ్ రెడ్డి,మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి,మాజీ ఎం పి టి సి పిట్ట రజిత వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి. భీమ్ రాజు,రవికుమార్,ఇంద్రా నగర్ చెన్నయ్య,పద్మా రం నర్సింహులు, జితేందర్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,కొంకళ్ళ చెన్నయ్య,ముభరక్,చంద్ర శేఖర్, తదితరులు ,పాల్గొన్నారు.

# జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా జి.జ్ఞానేశ్వర్....

◆ అసోసియేట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ కోనమొల్ల ఆనంద్ ఎన్నిక




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09 ):** వికారాబాద్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా జి.జ్ఞానేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఎనుకున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, సెంట్రల్ కమిటీ సభ్యులు కోటాజి, రంగారెడ్డి జిల్లా టిజిఓ అధ్యక్షులు రామారావు, ఎక్స్ సిద్దిపేట టీజీవో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి హాజరయ్యారు. వీరి ఆద్వర్యం లో నూతన కమిటీని ఎనుకోగా జిల్లా అధ్యక్షులుగా జి.జ్ఞానేశ్వర్( జిల్లా అటవీ శాఖ అధికారి) మరియు అసోసియేట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ ఆనంద్ (వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ), వైస్ ప్రెసిడెంట్ గా శ్రీ సఫీయుల్లాహ్ ఖాన్ ఎపిఓ , జాయింట్ సెక్రటరీ (%ఔ%) గా ఫరహీన్ ఖాతూన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస్ మాట్లాడుతూ... కార్యవర్గ సభ్యులు నూతనంగా ఎన్నికైన వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులకు దిశ నిర్దేశం చేస్తూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులు రిమాండ్



## పరారీలో మరో ఇద్దరు నిందితులు

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 8) :** గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఎక్సైజ్ సీఐ రవి తెలిపిన వివరాల ప్రకారం. నాచారం మల్లాపూర్ కు చెందిన భాస్కర్ రావు(25), బొంత సురేష్ అలియాస్ చిన్న (27) హొండా యాక్టీవా (టీఎస్ 08 హెచ్‌ఎఫ్ 1661)పై బోడుప్పల్ నుంచి మల్లాపూర్ రోడ్డులో అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో అపి సోదా చేశారు. అందులో 2.370 కిలోల గంజాయి పట్టుపడింది. ఇద్దరిని అదుపులోకి తీసుకోని విచారించగా ఒడిస్సా, రాయ్ గడలోని బహెర మంతు అనే వ్యక్తి నుంచి మద్యవర్తి అయిన మల్లాపూర్ కు చెందిన నల్ల దినకర్ నుంచి గంజాయి కొనుగోలు చేసి చర్లపల్లిలోని శ్రావణ్. బోడుప్పల్ కు చెందిన సాహిర్ గౌస్, మణితేజాలకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. నల్ల దినకర్, బహర మంతు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల నుంచి గంజాయితో పాటు హొండా యాక్టీవా, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోని గురువారం సాయంత్రం రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్" చారిత్రాత్మక నిర్ణయం

## మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 8) :**



జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిని తిప్పికొడుతూ భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై చేసిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో మేడ్చల్ పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని భారత సైన్యం విజయానికి ఇది నాంది అని సుమారు 27 మంది హిందువులను విచక్షణారహితంగా చంపిన ఉగ్రవాదులకు, దాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు భారత ప్రభుత్వం "ఆపరేషన్ సిందూర్" ద్వారా 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి భారత్ దెబ్బను పాకిస్థాన్ కు రుచి చూపించిందన్నారు. సామాన్య ప్రజలకు ఏలాంటి నష్టం లేకుండా మొన్న సైన్యం చేసిన ఈ ఆపరేషన్ సిందూర్ విశ్వవ్యాప్తంగా భారత్ గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని మరోసారి చాటి చెప్పిందని ఇదే స్ఫూర్తితో ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని యావత్ భారత ప్రజలు ఒక్కటై భారత సైన్యానికి, భారత ప్రభుత్వానికి అండగా ఉంటారని, భవిష్యత్తులో ఉగ్రవాదం అనే ఊసే లేకుండా చేసే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి భారతీయుడు అప్రమత్తంగా ఉంటూ మన భారత సైన్యానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ ఉగ్రవాద దాడిలో బలైన అమరుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

# అర్హతలేని వైద్యంపై ఉక్కుపాదం

## అల్వాల్‌లో గౌరవి పాలీ క్లినిక్, భువన డయాగ్నోస్టిక్స్ సీజ్




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే, 8):** అర్హతలేకుండా వైద్య సేవలు అందిస్తున్న వారిపై రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ ఉక్కుపాదం మోపుతోంది. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సూచనల మేరకు తీసుకుంటున్న చర్యల నేపథ్యంలో, జిల్లాలోని అల్వాల్ ప్రాంతంలో నిబంధనలు అతిక్రమించిన రెండు క్లినిక్స్‌ను అధికారులు గురువారం సీజ్ చేశారు.కీసర డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సత్యవతి, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ గీతల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం అల్వాల్ పరిధిలో తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా గౌరవి పాలీ క్లినిక్, భువన డయాగ్నోస్టిక్స్ అనే రెండు సంస్థలు వైద్య అర్హతలు లేని వ్యక్తుల చేతుల మీదుగా నడుపబడుతున్నట్లు గుర్తించారు. వెంటనే క్లినిక్స్‌ను సీజ్ చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్ లు నమోదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేశారు."ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఇలాంటి అనధికార వైద్య కేంద్రాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి" అని ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరించారు.

## ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఒక వరం- పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి : ఎర్రవల్లి విగ్నేశ్వర్ రెడ్డి

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 8) :**



అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అత్యాధునిక చికిత్స అందించేందుకు సీఎం సహాయనిధి ఒక వరమని డబిల్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రవల్లి విగ్నేశ్వర్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆపదలో ఉన్నవారిని వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటుందని అన్నారు. మేడ్చల్ పట్టణానికి చెందిన చెరుకు మల్లికార్జున్ కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 60వేల చెక్కును ఎర్రవలి విగ్నేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్, మేడ్చల్ మండల బీసీ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆకుల రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం @ 1,00,100

- పరుగులు తీస్తున్న పసిడి ధర
- లక్ష రూపాయలు దాటిన తులం బంగారం
- సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న పుత్తడి ధరలు
- ఇక సామాన్యులకు స్వర్ణం ఎండమావే
- అంతర్జాతీయ మార్కెట్లో ఒడిదుడుకులే కారణం
- త్వరలోనే రూ. 1.50 లక్షలు చేరనుందా ?
- మదుపుదారులు జాగ్రత్తగా ఉండాలంటున్న నిపుణులు




*భారతీయులకు బంగారం అంటే ఎంత మోజో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రపంచం అంతా పెట్టుబడి అంటే అర్థం తెలియని రోజుల్లోనే రాజుల కాలంలో వీధుల్లోనే రత్నాలు పోసి అమ్మేవారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. శుభకార్యం ఏది తలపెట్టినా స్వర్ణపు వెలుగులతో కళకళలాడాల్సిందే. భారతీయ స్త్రీల ఆహార్యంలో బంగారం తప్పనిసరి. తాజాగా పుత్తడి ధర సరికొత్త రికార్డులు సృష్టిస్తూ తులం బంగారం (10గ్రాములు) లక్ష రూపాయలు దాటింది. అంతర్జాతీయ మార్కెట్లో ఏర్పడిన ఒడిదుడుకులు ఇందుకు కారణం అంటున్నారు. త్వరలోనే ఈ ధర రూ. 1.50 లక్షలకు చేరనుందని చెబుతున్న నిపుణులు.. బంగారంపై పెట్టుబడి పెట్టే వారు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. అయితే బంగారం ధర ట్రెండ్ చూస్తే ఇక సామాన్యులకు స్వర్ణం ఎండమావే అనిపిస్తోంది.*

**మేడ్చల్ మేజర్ న్యూస్ (మే 8) :** సామాన్యులకు ఇక బంగారం దూరం కానుందా... అంటే అవుననే అనిపిస్తోంది. వివిధ కారణాలతో తులం బంగారం (10 గ్రాములు) లక్ష రూపాయల మార్కును గురువారం దాటింది. దీనికి మళ్లీ జీఎస్టీ అదనం. అంటే సవర (8 గ్రాములు) బంగారం కొనుగోలు చేయాలంటే ఇక దాదాపు రూ.90 వేలు చెల్లించాల్సిందే. పెళ్లినాడు మంగళసూత్రం చేయించాలన్నా కనీసం రూ.2 లక్షలు అవసరం అయ్యే పరిస్థితి. దీంతో ఇక పేద, సామాన్య తరగతి ప్రజలకు బంగారం దాదాపుగా దూరమైన ఇక బంగారం చరిత్ర గురించి చూస్తే భారతీయులకు ప్రత్యేకంగా బంగారం గురించి చెప్పనక్కర్లేదు. భారతీయుల సంస్కృతిలో పసిడి ఏ నాడు నుంచో భాగం అయిపోయింది. పురాణాల కాలం నుంచి రాజుల కాలం వరకు, నేటి ప్రజలకు సైతం బంగారం ప్రీతిపాత్రమే. ఒక అంచనా ప్రకారం ప్రపంచంలో అమెరికా దాదాపు 9వేల టన్నుల బంగారంతో ప్రథమ స్థానంలో ఉంది. అదే భారత ప్రభుత్వం వద్ద ఉన్నది 900 టన్నులే. కానీ భారతీయులు బంగారాన్ని ఎక్కువగా నిల్వ చేసుకునేందుకు ఆసక్తి చూపుతారు. అంచనాలు చెప్పడం లేదు. కానీ ప్రపంచంలోని అన్ని దేశాల వద్ద ఎంత బంగారం ఉందో అంతకు రెట్టింపు భారతీయ ప్రజల ఇళ్లల్లో ఉందని భావిస్తారు. భారతీయులకు బంగారానికి ఉన్న అవినాభావ సంబంధం ఏమిటంటే... భారతీయ మహిళల ఆహార్యంలో బంగారు ఆభరణాలు తప్పనిసరి కావడమే. ఎంత పేదవాడైనా సరే కనీసం పెళ్లినాడైనా బంగారంతో పుస్తెలు చేయించుకుంటారు. తాజాగా పరుగులు తీస్తున్న పుత్తడి ధరలు పేదవాడికి ఆ సౌకర్యాన్ని కూడా దూరం చేసే పరిస్థితి ఏర్పడింది.

**అమెరికా మార్కెట్లో ఒడిదుడుకులే కారణం :**
ఇటీవల పసిడి ధరలు రోజురోజుకూ సరికొత్త గరిష్టాల్ని నమోదు చేస్తుండగా అదే రీతిలో దూసుకెళ్తున్నాయి. ఏ మాత్రం తగ్గట్లేదు. ఇప్పటికే డాలర్ విలువ రోజు రోజుకు పతనం అవుతుండటం.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. చైనాపై దిగుమతి సుంకాల్ని మరింత పెంచుతుండటం వెరసి వాణిజ్య, యుద్ధ భయాలు పెరుగుతుండగా.. బంగారంపై పెట్టుబడులు భారీగా పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలోనే రేట్లు కూడా అందకుండా పోతున్నాయి. ఇక ఇప్పుడు సామాన్యులకు ఏ మాత్రం అందని ద్రాక్షగా బంగారం మిగిలిపోయింది. మరోసారి ఆల్ టైమ్ గరిష్ట స్థాయిలకు చేరాయి. ప్రస్తుతం ఇంటర్నేషనల్ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు చూస్తే ఔన్సుకు (31.10 గ్రాములు) ఏకంగా 3450 డాలర్ల మార్కును దాటి ట్రేడవుతోంది. ఇక్కడ దాదాపు ప్రతి రోజూ 50 డాలర్లకు పైగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇదే సమయంలో సిల్వర్ రేటు 32.60 డాలర్ల స్థాయిలో ఉంది. ఇక డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ ప్రస్తుతం రూ. 85.16 వద్ద కొనసాగుతోంది. దేశీయంగా బంగారం, వెండి ధరల్ని చూస్తే మరోసారి భారీగా పెరిగాయి. ప్రస్తుతం మేడ్చల్ పట్టణంలో తులం గోల్డ్ రేటు ప్రస్తుతం రూ.1,00,100కి చేరింది. ప్రస్తుతం కిలో వెండి రేటు రూ. 98 వేలు ఉంది. గోల్డ్, సిల్వర్ ధరలు ప్రాంతాల్ని బట్టి మారుతుంటాయి. స్థానిక పన్ను రేట్లు సహా ఇతర అంశాలు దీనికి దోహదం చేస్తుంటాయి. ప్రస్తుతం ఇంటర్నేషనల్ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు చూస్తే ఔన్సుకు (31.10 గ్రాములు) ఏకంగా 3450 డాలర్ల మార్కును దాటి ట్రేడవుతోంది. ఇక్కడ దాదాపు ప్రతి రోజూ 50 డాలర్లకు పైగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇదే సమయంలో సిల్వర్ రేటు 32.60 డాలర్ల స్థాయిలో ఉంది. ఇక డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ ప్రస్తుతం రూ.85.16 వద్ద కొనసాగుతోంది. కాగా బుధవారం లక్ష దాటిన బంగారం తులం ధర రికార్డు సృష్టించింది. గురువారం సాయంత్రం నాటికి దాదాపు దేశంలోని అన్ని మార్కెట్లలో తులం బంగారం ధర 1,00,100 వద్ద నిలకడగా ఉంది.

**రూ.1.50 లక్షల మార్కును దాటుతుందా :**
అంతర్జాతీయ మార్కెట్లో ఏర్పడిన ఆటుపోట్ల కారణంగా స్వర్ణం సరికొత్త రికార్డులను సృష్టిస్తూ తన విలువను పెంచుకోవడం ప్రజలతో పాటు వ్యాపారులను, మదుపరులను కూడా ఆశ్చర్య పరుస్తోంది. కొంతమంది నిపుణులు చెబుతున్న ప్రకారం త్వరలోనే 10 గ్రాముల బంగారం ధర రూ.1,50,000లకు చేరనుందని తెలుస్తోంది. అలాగే మరికొంత మంది చెబుతున్న మార్కెట్ అనలిస్టుల ప్రకారం అమెరికా తీసుకునే నిర్ణయాలతో బంగారం ధర అదే 10 గ్రాములకు రూ.55 వేలు అవుతుందని అంటున్నారు. మొత్తానికి ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకున్న వాణిజ్య, అమెరికా సుంకాల కారణంగా వివిధ దేశాల్లో ఉన్న మార్కెట్లలో చోటు చేసుకుంటున్న అనిశ్చితి కారణంగా బంగారం ధరల్లో మార్పులు, చేర్పులు ఉంటాయని మదుపరులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. మార్కెట్లో అనిశ్చితి తొలగిన తరువాత బంగారాన్ని కొనుగోలు చేసుకోవచ్చునని సలహా ఇస్తున్నారు.ల





## మాజీ కౌన్సిలర్ ఉమానాగరాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 08) :**

- ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన




మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 16వ వార్డులో మాజీ కౌన్సిలర్ ఉమానాగరాజు విజ్ఞప్తి మేరకు సీఎంఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో దాదాపు వంద మందికి పైగా ప్రజలు హెల్త్ చెకప్ చేసుకోవడంతో పాటు వారికి కావలసిన మందులను కూడా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉమా నాగరాజు మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లను దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ హాస్పిటల్ ఇన్చార్జి దుర్గా ప్రసాద్ రెడ్డి, మహేందర్, రాజశేఖర్ రెడ్డి, సరోజ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ దస్తావేజులు సృష్టించి మోసం చేసిన వ్యక్తి రిమాండ్

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 08):**



నకిలీ దస్తావేజులు సృష్టించి ప్లాట్లు విక్రయించిన కేసులో న్యాయస్థానం నానబెయిలబుల్ వారెంట్ను పట్టించుకోకుండ మూడేళ్లుగా తప్పించుకు తిరుగుతున్న నిందితున్ని ఘట్కేసర్ పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఘట్కేసర్ సీఐ పరుశురాం తెలిపిన వివరాల ప్రకారం. నగరంలోని నల్లకుంటకు చెందిన బీ. సురేం దర్రెడ్డితో పాటు మరో నలుగురు ఘట్కేసర్ మండ లం, కొర్రెముల సర్వేనెంబర్లు 740/-పార్లు, 741/ పార్లు, 742/ పార్టుల్లోని 6 ఎకరాల భూమిని యజమానుల వద్ద కొనుగోలు చేశారు. అయితే కట్కూరి ప్రభాకర్రెడ్డి అదే సర్వే నెంబర్లలో 6292 గజాల భూమిని జీపీఎ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ 15909/2005 ద్వారా కొనుగోలు చేశాడు. కొద్దిరోజుల తరువాత ప్రభాకర్ రెడ్డి 6292 గజాల భూమిని ఎ. వీరయ్య, పీ సోమిరెడ్డిలకు రిజిస్టర్ డాక్యుమెంట్లు 6317/2006, 6318/2006 ద్వారా విక్రయించాడు. ఇంతటితో ఆగకుండ ప్రభాకర్ రెడ్డి అమ్మిన భూమిని రెండవసారి ఇతరు లకు విక్రయించాడు. దీంతో తమకు డబుల్ రిజిస్ట్రేషన్ చేశాడని ప్రభాకర్ రెడ్డి పై 2011లో మటికెసర్ పోలీసుస్టేషన్ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు. బెయిల్పై విడుదలైన ప్రభాకర్రెడ్డి తన ఒరిజినల్ జీపీఎ డాక్యమెంటైన 15909/2005 ద్వారా 31 నకిలీ దసా బివేజులు తయారు చేసి బీ. సురేందర్రెడ్డి కొనుగోలు చేసిన భూమి లోని ప్లాట్లను చూపిం చాడు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారు సురేందర్రెడ్డి భూమిలోకి వస్తుండటంతో వారిని ఆయన గట్టిగా నిలదీయడంతో అసలు విషయం భయటపడింది. దీంతో సురేందర్రెడ్డి
2019లో తిరిగి ఘటికేసర్ పోలీసుస్టేషన్ లో పిర్యాదు చేయడంతో పోలీసులు ప్రభాకర్ రెడ్డిపై కేసు నమోదు చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. గత మూడేళ్లుగా కోర్టులో కేసు నడుస్తున్న ప్రభాకర్రెడ్డి కోర్టుకు హాజరుకాకుండ తప్పించుకు తిరుగుతున్నాడు. దీంతో న్యాయస్థానం అతనిపై నాన్బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ఘట్కేసర్ పోలీసులు పక్కా సమాచారంతో నగరంలోని కొండాపూ ర్లో గురువారం ఉదయం అరెస్టు చేసి, సాయంత్రం రిమాండ్కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతునట్లు సీఐ తెలిపారు.